



ఉదయం
PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD
విజయవాడ
శనివారం
26-3-1977
THEANDHRAPATRIKA
Regd. H/VJ No. 49
ఆంధ్రపత్రిక
FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO
సంపుటం : 63
సంచిక : 347
పుటలు : 6
వెల : 30 పైసలు



19 మంది క్యాబినెట్ మంత్రులతో కేంద్రమంత్రివర్గం ఏర్పాటు

26 ఉదయం 9.30 గంటలకు ప్రమాణస్వీకారం

చరణ్ సింగ్, జగజీవన్ రామ్, అద్వానీ, శాంతిభూషణ్, బహుగుణ, నానాజీ దేశ్ ముఖ్, మోహన్ ధారియా, జార్జి ఫెర్నాండెజ్, రాజ్ నారాయణ్, వాజ్ పాయ్, ప్రకాశ్ సింగ్ బాదల్, బిజుపట్నాయక్ ప్రభృతులకు స్థానం

న్యూఢిల్లీ, మార్చి 25 : జనతాపార్టీ, ప్రజాస్వామ్య కాంగ్రెసు నాయకులతో కేంద్రమంత్రివర్గం ఏర్పాటు అవుతున్నది. ఈ రెండు పార్టీలకు చెందిన 19మంది సభ్యులు క్యాబినెట్ మంత్రుల హోదాలో 26 ఉదయం పదవీ స్వీకార ప్రమాణం చేస్తారు.

ప్రజాస్వామ్య కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జగజీవన్ రామ్, ఆ పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ మంత్రివర్గంలో ఆ పార్టీ ప్రతినిధులుగా ఉంటారు.

మంత్రివర్గంలో చేరుతున్న జనతా పార్టీ ప్రముఖ నాయకులు : శ్రీయుతులు చరణ్ సింగ్, ఎల్. కె. అద్వానీ, ఎ. బి. వాజిపాయ్, నానాజీ దేశ్ ముఖ్, జార్జి ఫెర్నాండెజ్, రాజ్ నారాయణ్, బిజు పట్నాయక్, శాంతిభూషణ్, పి. రామచంద్రన్.

మొత్తం 19 మంది క్యాబినెట్ మంత్రులచే తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి 26 ఉదయం 9-30 గంటలకు రాష్ట్రపతి భవన్ లో ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

ఇతర క్యాబినెట్ మంత్రులు: శ్రీయుతులు సికిందర్ భక్త్, పి. సి. చందర్, మధుదండావతే, మోహన్ ధారియా, పురుషోత్తం కౌశిక్, హెచ్. ఎం. పటేల్, రవీంద్రవర్మ, ప్రకాశ్ సింగ్ బాదల్.

ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ వివిధ పార్టీ నాయకులతో గత రెండు రోజులుగా ముమ్మరమైన చర్చలు జరిపిన అనంతరం మంత్రివర్గం జాబితాను ఖరారు చేశారు.

స్వల్పమైన అస్వస్థతకులోనై ప్రస్తుతం వెల్లింగ్టన్ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న శ్రీ చరణ్ సింగ్ తో శ్రీ దేశాయ్ గత రెండు రోజులలో మూడుసార్లు సమావేశాలు జరిపారు. శ్రీ జగజీవన్ రామ్ ను ఈ రాత్రి సుమారు 9 గంటల ప్రాంతం కలుసుకున్నారు.



చరణ్ సింగ్

మంత్రివర్గంలో చేరుతున్న ప్రముఖులలో శ్రీయుతులు జగజీవన్ రామ్, చరణ్ సింగ్, ఎ. బి. వాజపాయ్, హెచ్. ఎన్. బహుగుణ, రాజ్ నారాయణ్, బిజు పట్నాయక్, జార్జి ఫెర్నాండెజ ప్రభృతులు ఉన్నారు.

క్యాబినెట్ లో 17 మంది జనతాపార్టీ నాయకులు, ఇద్దరు ప్రజాస్వామ్య కాంగ్రెసు నాయకులు, అకాలీదళ నాయకులు ఒకరు ఉంటారు.

కొత్త మంత్రివర్గంలో చేరుతున్న వారిలో శ్రీ శాంతిభూషణ్ ఒక్కరే పార్లమెంటు ఉభయ సభలలో దేనిలోనూ సభ్యత్వం లేనివారు. రాజ్యసభకుచెందిన వారు శ్రీ ఎల్. కె. అద్వానీ ఒక్కరే. ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ సహా మిగిలిన 18 మంది లోక్ సభ సభ్యులే.

శ్రీమతి ఇందిరాగాంధీ ఎన్నికను శ్రీ రాజ్ నారాయణ్ వేసిన దావాలో న్యాయవాదిగా శ్రీ శాంతిభూషణ్ ప్రసిద్ధులయ్యారు.



జగ్జీవన్ రామ్

బరోడా డైనమైట్ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న శ్రీ జార్జి ఫెర్నాండెజ్ తో పాటు, రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లాను రాయ్ పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఓడించిన శ్రీ పురుషోత్తమ కౌశిక్ కూడా మంత్రివర్గ సభ్యుల జాబితాలో ఉన్నారు.




రాజ్ నారాయణ్

పశ్చిమబెంగాల్ కు చెందిన విద్యావేత్త శ్రీ పి. సి. చందర్, సి. పి. ఐ. అగ్రనాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీని ఓడించినవారు. శ్రీ సికిందర్ భక్త్, పాత ఢిల్లీ నియోజకవర్గంలో శ్రీమతి సుభద్రాజోషీని ఓడించి లోక్ సభకు ఎన్నికయ్యారు.

తొలివార్తలు

ఆంధ్రపత్రిక ప్రతినిధికి అందిన సమాచారం ప్రకారం మంత్రివర్గ నిర్మాణంలో




వాజ్ పాయ్



జార్జి ఫెర్నాండెజ్

కొక్కరికే ఆ పదవి కేటాయించదగునని భావించారని తెలియవస్తుంది. జగజీవన్ రామ్ మిత్రపు ప్రభుత్వాన్ని కోరారని, ప్రజాస్వామ్య కాంగ్రెసుకు ... పూర్తిగా విలీనం చేయడానికి అంగీకరించలేదని, తమ పక్షం పార్లమెంటులోను, వెలుపల కూడా విడిగా పనిచేస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిసింది. ఆలస్యానికి అదీ ఒక కారణం. ఆ తరువాత జనతా నాయకులగు చంద్రశేఖర్, మోహన్ ధారియా, నానాజీ దేశ్ ముఖ్ లు సంప్రదింపులు సాగించారు. ఈ స్థితిగతుల మధ్య 26 ఉదయంవరకు మంత్రివర్గ ప్రకటన జరుగదని భావింపబడింది. అదలా ఉండగా దక్షిణాదిరాష్ట్రాల నుండి మంత్రివర్గంలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కె. ఎస్. హెగ్డే, తమిళనాడు జనతా నాయకుడు శ్రీ రామచంద్రన్ కు మంత్రివర్గంలో స్థానంకల్పించ

మిగతా 2 వ పేజీలో



సంజీవరెడ్డికి లోక్ సభ సభాపతి పదవి: ఉభయపక్షాల ఆమోదం

ఆంధ్రపత్రిక ప్రతినిధి,

న్యూఢిల్లీ, మార్చి 25 : శ్రీ నీలం సంజీవరెడ్డి లోక్ సభ సభాపతిగా రేపు ఏకగ్రీవంగా ఎన్నికకావడం ఖాయమనీ భావించవచ్చు.

ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ సభాపతి పదవికి శ్రీ సంజీవరెడ్డి పేరు సూచించగా, ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై. బి. చవాన్ ఆ ప్రతిపాదనను బలపరచారు. జనతాపార్టీ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయి, పలువురు యితరులు కూడా సభాపతి పదవికి శ్రీ సంజీవరెడ్డి పేరును సూచించారు. రేపు సాయంత్రం లాంఛన ప్రాయంగా ఎన్నిక జరుగుతుంది.

శ్రీ సంజీవరెడ్డి సభాపతిగా ఎన్నుకోనడం ఇది రెండవసారి అవుతుంది. 1967 ఎన్నికల అనంతరం ఆయన మొదటిసారి సభాపతి అయ్యారు. 1969 సంవత్సరం మధ్యలో రాష్ట్రపతి పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేసే వరకు ఆయన ఆ పదవిలో కొనసాగారు.

సభాపతి పదవిని స్వీకరించడానికి శ్రీ సంజీవరెడ్డి తొలుత అంతగా యిష్టపడలేదు. అయితే ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్, ప్రతిపక్ష నాయకుడు శ్రీ చవాన్ తమ ప్రతిపాదన అమోదించవలసిందిగా ఆయనను నచ్చ చెప్పారు. స్వర్గీయ మావలంకర్ తరువాత చెప్పుకోదగిన అత్యంతసమర్థుడైన సభాపతిగా శ్రీ సంజీవరెడ్డి పేరుపొందారు.

ప్రస్తుత లోక్ సభలోని పరిస్థితికి, 1967లో ఎన్నికయిన లోక్ సభకు చాలా పోలికలు ఉన్నాయి. అలా, అప్పుడు అధికార పక్షం స్థానాలలో కాంగ్రెసువారు ఇప్పుడు ప్రతిపక్ష స్థానాలలో కూర్చుంటున్నారు. 1967లో ఏర్పడిన లోక్ సభలో మాదిరిగానే ప్రస్తుత లోక్ సభలో ఉభయ పక్షాలలో పలువురు ప్రతిభావంతులు ఉన్నారు. శ్రీ సంజీవరెడ్డి మాత్రమే సభను నేర్పుగా నిర్వహించగలరని విజ్ఞులు అభిప్రాయపడుతున్నారు.



ఇందిరాగాంధీతో మొరార్జీ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు శ్రీమతి ఇందిరా గాంధీ నివాసానికి వెళ్ళి ఆమెతోసమావేశమయినారు.

ఆర్థిక శాఖ అధికారులతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 25 : ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులతో చర్చలు జరిపారు.

వచ్చే బడ్జెటును గురించి యీ చర్చలు జరిగివుండవచ్చునని భావిస్తున్నారు. బడ్జెటు మార్చి 29 న లోక్ సభకు సమర్పించటం జరుగుతుందని అనుకొంటున్నారు.

శ్రీ దేశాయ్ తమ అధికార పదవీ కార్యకలాపాల నిర్వహణ మొదటిరోజున నేడు, తమ వద్దకు పలువురు రాగా వారిని కలుసుకోవటం జరిగింది. ఈ వచ్చిన వారిలో శ్రీమతి విజయలక్ష్మీపండిట్ కూడా వున్నారు. ప్రధాని శ్రీ దేశాయ్ మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని ఆమె నివాసానికి వెళ్లి కలుసుకున్నారు.

నేడు ప్రధాన మంత్రిని కలిసికొన్నవారిలో బేగం అబిదా అహమ్మద్, శ్రీ ఎల్. కె. ఝా కూడా వున్నారు.

జయప్రకాష్ కు బొంబాయిలో చికిత్స

బొంబాయి, మార్చి 25 : చికిత్స కోసం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి సాయంత్రం 7 గంటలకు బొంబాయికి చేరగానే విమాన కేంద్రం నుండి యాంబులెన్స్ లో సరాసరి జస్లోక్ ఆస్పత్రి తీసికొనిపోబడ్డారు. ఆసుపత్రిలోకి చేరగానే వారిని డయాలసిస్ చికిత్సలో ఉంచారు. ఆసుపత్రి డైరెక్టరు శ్రీ శాంతిలాల్ మెహతా వారిని స్వాగతించారు. మహారాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి డా. బయాన్ డిసౌజా కూడా హాజరైనారు.

శుద్ధ రక్తనాళాలలో రక్తపు గడ్డను తొలగించడంలో వైద్యులు కృతకృత్యులైనారని అనంతరం డా. మెహతా విలేఖరులకు తెలియజేశారు. సిరలు కూడా బాగా పనిచేస్తున్నాయన్నారు.

శ్రీ జయప్రకాశ్ సుఖంగా ఉన్నారని, ఆయన పరిస్థితి సంతృప్తికరంగా ఉందని, ఆత్రుతపడవలసిందేమీ లేదని, ఆయన తెలియజేశారు.

జయప్రకాశ్ స్వంత వైద్యులు పాట్నాకు చెందిన డా. ఆర్. వి. పి. సిన్హా, పలవురైన శ్రీ జయప్రకాశ్ పుస్తక అనే భారత వైమానిక దళ విమానంలో బొంబాయి వచ్చారు. ఆయన బలహీనంగా ఉన్నా ఉత్సాహంగా ఉన్నారు. ఒక కుర్చీలో ఆయన అంబులెన్స్ వద్దకు తీసుకువచ్చారు. విమాన కేంద్రంలో ఆయనకు ఆయన సోదరుడు ప్రసాదు కలిశారు. పాట్నాలో ఆయన డయాలసిస్ చికిత్స చేయ ప్రయత్నించగా అది సరిగా పనిచేయలేదు. ఆయన కులాసాగానే ఉన్నారు. అంతకుపూర్వం ఆహారం కూడా తీసికొన్నారు.

డాక్టర్ సిన్హా, డాక్టర్ ఠాకూర్ డాక్టర్ ప్రొ. స్వామినాథన్ డాక్టర్ బి. బి. సిన్హా, డాక్టర్ రమేశ్ చంద్రలు ఆయనను పరీక్షించి శుద్ధ రక్తనాళాలలో రక్తం గడ్డ కట్టడాన్ని నివారించడానికి కృషి చేశారు గాని సాధ్యం కాలేదు. తరువాతవారినిబొంబాయికిపంపారు.

లోక్ సభ సభ్యుల ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 25 : ఆరవ లోక్ సభ ప్రథమ సమావేశం నేడు ప్రారంభమైంది. సభకు ఎనికయిన 539 మంది సభ్యులలో 498 మంది నేడు ప్రమాణస్వీకారం చేశారు.

అంతకుముందు ఈ ఉదయం రాష్ట్రపతి భవన్ లో తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తి బీహార్ కు చెందిన సీనియర్ సభ్యుడు శ్రీ డి. ఎన్. తివారీ చేత తాత్కాలిక సభాపతిగా ప్రమాణస్వీకారం చేయించారు. శ్రీ జగజీవన్ రామ్ కాంగ్రెసుపార్టీ సభ్యత్వానికిరాజీనామా చేసి, ప్రజాస్వామ్య కాంగ్రెస్ ను ఏర్పాటు చేసినప్పుడు శ్రీ తివారీ కూడా ఆయనతో పాటు కాంగ్రెసు నుండి నిష్క్రమించి ప్రజాస్వామ్య కాంగ్రెసులో చేరారు.

ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ ప్రప్రథమంగా ప్రమాణస్వీకారం చేశారు. మొట్టమొదటిసారిగా గుర్తింపు పొందిన ప్రతిపక్షం నాయకునిగా శ్రీ వై. బి. చవాన్ ఆ తరువాత ప్రమాణస్వీకారం చేశారు.

చేరిన జనసమూహం, కొత్త నాయకులు రాగానే ఉత్సాహంతో హర్షధ్వానాలు చేశారు.

శ్రీ తివారీ ప్రమాణస్వీకారం చేయవలసిందని శ్రీ దేశాయ్ ని పిలిచేముందువారిత్రాత్మకమైన ఈ సమయం గంభీరతకు సూచనగా ఒక నిముషం సేపు మౌనం వహించవలసిందని సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

సభలో సభ్యులచేత ప్రమాణస్వీకారం చేయించడానికి ముందు శ్రీ తివారి ఒక ప్రకటన చేస్తూ, అధ్యక్షమండలి సభ్యులుగా శ్రీ దిగ్విజయ నారాయణసింగ్ ను, శ్రీ ప్రదీప్ వాదిని, శ్రీ కె. రఘురామయ్యను తాను నియమించానని తెలియ చేశారు.

శ్రీ తివారీ కొత్త సభ్యులకు స్వాగతం పలుకుతూ, ఇది చాలా పవిత్రమైన సమయమని అన్నారు. సభ్యులపై గురుతరమైన బాధ్యత మోపబడిందని ఆయన చెప్పారు. ఈ పవిత్ర సమయానికిగుర్తుగా సభ్యులు లేచినిలబడి ఒక నిముషంమౌనం పాటించాలని ఆయన కోరారు.

లోక్ సభ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎల్. షక్ధర్ ఎన్నికల ప్రధానాధికారినుంచి అందిన కొత్త సభ్యుల జాబితాను సభవారికి

(మిగతా 5 వ పేజీలో)

నగర్వాలా వ్యవహారంపై అధికారికంగా దర్యాప్తు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 25 : రు. 60 లక్షల నగదు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి తీసికోడానికి సంబంధించిన నగర్వాలా వ్యవహారం గురించి అధికారయుతమైన దర్యాప్తు ప్రారంభం కావచ్చని, ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ సూచించారు.

ఈ దర్యాప్తు సందర్భంగా శ్రీమతి ఇందిరాగాంధి ప్రమేయం అందులోకి వచ్చేటట్లయితే మేము చేయగలిగిందేమీ లేదు, అని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

నాటి రక్షణమంత్రి శ్రీ బన్సీలాల్ పై తమ ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించగలదని, ప్రధానమంత్రి కలకత్తా దినపత్రిక ఒక దానితో ప్రచురించబడిన ఇంటర్వ్యూలో తెలియజేశారు. బన్సీలాల్ పై స్పష్టమయిన

మిగతా 2 వ పేజీలో

ప్రధాన మంత్రికి త్రివిధ బలాధిపతుల అభినందనలు

న్యూఢిల్లీ, మార్చి 25 : ప్రధానమంత్రిగా శ్రీ మొరార్జీదేశాయ్ నియమింపబడిన సందర్భంగా త్రివిధ బలాధిపతులు, జనరల్ టి. ఎన్. రైనా, అడ్మిరల్ జాల్ కుర్సేట్జీ, ఎయిర్ చీఫ్ మార్షల్ హెచ్. మూల్ గావ్ కర్ వేర్వేరు సందేశాలలో శ్రీ దేశాయికి అభినందనలు తెలియజేశారు.

'ప్రధానమంత్రిగా నియమింపబడిన సందర్భంలో మిమ్ములను సదా సైన్యంలోని అందరి పక్షాన హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. దేశ సర్వం సహాధికార రక్షణకు ప్రభుత్వం యిచ్చే ఆదేశాలను విధేయతతో ఉత్సాహంతో పాటించటం సైన్యం తన విధిగా తలచుతున్నది' అని జనరల్ రైనా తమ సందేశంలో పేర్కొన్నారు. అడ్మిరల్ కుర్సేట్జీ తమ సందేశంలో ఇట్లా అన్నారు.

'ప్రధాన మంత్రి పదవిని స్వీకరించిన సందర్భంలో మీకు హృదయపూర్వక అభినందనలు నాతోపాటు, భారత నౌకాదళం సిబ్బంది అంతా వ్యక్తం చేస్తున్నారు. దేశ రక్షణ కృషిలో దేశ సేవా సాధన కృషిలో భారత నౌకాదళ సిబ్బంది విధేయతను ప్రదర్శించగలదని ఈ సందర్భంలో హామీ ఇస్తున్నాను.''

ఎయిర్ చీఫ్ మార్షల్ హెచ్. మూల్ గావ్ కర్ తమ సందేశంలో ఇలా అన్నారు:

'మీ ఘన విజయానికి, మీ నాయకునిగా ప్రజలచే ఎన్నిక చేయబడినందుకు నా తరపున, వైమానిక దళంలోని వారందరి తరఫున శుభాకాంక్షలు. మీ నిస్వార్థ, దక్షతయుక్తమైన నాయకత్వం క్రింద, ఇతోధిక ప్రగతి, విజయాలు సాధించగలమని దృఢ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రశాసనసభా కాంగ్రెసులో రవరవలు

పార్టీ నాయకత్వానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ఉద్యమం: ఆరుగురుమంత్రుల మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 25 : శాసనసభా కాంగ్రెస్ పక్షంలో రవరవలు పుట్టాయని, నాయకునికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ ఉద్యమం కొనసాగుతున్నట్లు రాజకీయ వర్గాలలో చెబుతున్నారు. శనివారం మధ్యాహ్నం జరిగే శాసనసభ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఇంతవరకు అణచివేయబడి ఉన్న అసమ్మతి విజృంభించగలదని అంటున్నారు.

... సందర్భంలో నాయకుని వ్యతిరేకంగా సంతకాలు జరిగాయని అంటున్నారు. సంతకాల సేకరణకు ఆరుగురు మంత్రుల మద్దతు ఉన్నదని, ఇద్దరు మంత్రులు సంతకాలు కూడా చేసినట్లు చెబుతున్నారు.

రాష్ట్ర కాంగ్రెసువర్గాలలో ... విషయం అందరికీ తెలిసినదే. ... ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పట్ల ... సీనియర్ మంత్రి ఒకరి ... శ్రీ బ్రహ్మానందరెడ్డితో రహస్య మంతనాలు జరిపారు.

... నగరంలో ముఖ్యమంత్రిపై ధ్వజమెత్తిన శాసనసభ్యుల సమావేశం ... శ్రీ ... శ్రీ చెన్నారెడ్డిలను కాంగ్రెసునుండి బహిష్కరించవలసిందని ... అభ్యర్థన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది.

లోక్ సభ ఎన్నికలలో రాష్ట్ర కాంగ్రెసుకు విజయాలున్నప్పటికీ అఖండ విజయాన్ని సంపాదించినప్పుడు శ్రీ కాశయ్యను, శ్రీ చెన్నారెడ్డిని పార్టీనుండి బహిష్కరించడంలో ఔచిత్యం ఏమిటని వారు ప్రశ్నించారు. శ్రీ చెన్నారెడ్డి సోదరుడు జనతాపార్టీ అభ్యర్థిగా పోటీ చేసినంత మాత్రాన ఆయన ... నేరం ... న్యాయం కాదని ... వాదిస్తున్నారు. ... ఒక మంత్రి ... కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేసినా ...

... అంటున్నారు.


ముఖ్యమంత్రి అనుసరిస్తున్న విధానాలు నచ్చని ప్రసంగాలు శనివారం జరిగే శాసనసభా కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ... చెబుతున్నారు.

సంతకాల సేకరణపై ... శాసనసభాపార్టీ సమావేశానంతరం ... అంటున్నారు.

చాలామంది కాంగ్రెస్ సభ్యులు నిరాశ చెందారు. పార్టీనుండి వైదొలగాలనే అభిప్రాయం ఎవరూ వ్యక్తపరచలేదు.

రాష్ట్రనాయకత్వం అనుసరిస్తున్న ధోరణిపై వారు అసంతృప్తి చెంది ఉన్నట్టు కనిపించింది.

నిజామాబాదునుండి ఆంధ్రపత్రిక విలేఖరి పంపిస్తున్న సమాచారాన్నిబట్టి ఆ జిల్లాకు చెందిన ఉపమంత్రి శాసనసభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి ... ఎం.ఎల్.ఎ. ... కాంగ్రెసునుండి వైదొలగి జనతాపార్టీలో చేరదలచుకున్నట్లు తెలుస్తున్నది.



సత్తెనపల్లి సబ్ కోర్టులో
O. S. 12—76

1. Kavali Sankar
2. Kavali Venkatasubba Rao
(D2) Kavali Sivaji and others — Defendants

(Sd) T. V. Sarma
వాది అడ్వకేట్.

భారత ప్రభుత్వము
మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

—600009 ...
davp 683(1426)/76

No. P2/100/77
పంచాయితీ సమితి కార్యాలయము, గద్వాల.
టెండర్ల ప్రకటన

...1500—00...

మండల అభివృద్ధి అధికారి

జిల్లా పరిషత్ కార్యాలయము, మహబూబ్ నగరు.
టెండరు నోటీసు
నం. 6/918/77 తేది 23.3.1977

1977—78 సంవత్సరమునకు ...
తేది 4—4—1977 ...
26—3—1977 ... 2—4—1977 ...

అమ్మకము

N. J. Pranalingam, Near Police Club, Gandhinagar, Kakinada.

మిషనరీ

MODI, 28/E, Post Office Street, Madras.1

వేలం అమ్మకం

1971 ... 17, ... 27—3—77 ... 11—30 ...

గుడివాడ సబ్ కోర్టులో
O. S. 37/76
AND
(D1) Vemuri KameswaraSarma — Defendant
31—3—77 ...
(Sd) T. V. Sarma,
వాది అడ్వకేట్.

ఏజంట్లు కావలెను

మేనేజరు,
"ఆంధ్రపత్రిక"


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదార్లు, భవనముల శాఖ,
గుంటూరు - 4
నోటిఫికేషన్ నెం. 7/3129/76
తేది 21—12—76
వేలము నోటీసు


(1—4—77 నుండి 31—3—78) ...
7—4—77 ...


(సం) ఇ. జె. పీటర్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R & B)
గుంటూరు, తేది 30.12.76.


19 మంది సభ్యులతో కేంద్ర మంత్రివర్గం ఏర్పాటు

1 వ పేజీ తరువాయి


శాంతి భూషణ్


హెచ్. ఎం. పటేల్


ప్రకాష్ సింగ్ బాదల్


మోహన్ ధారియా

నగర్వాలా కేసు దర్యాప్తు

1 వ పేజీ తరువాయి

చరణ్ సింగ్: శీ జబ్బ

ప్రభుత్వాల పరాపార్య

షేక్ ప్రభుత్వానికి కాంగ్రెసు మద్దతు ఉపసంహరణ: కాశ్మీర్ లో పరిణామం

1975 ...

సేథీ రాజీనామా

రాష్ట్ర శాసనసభచే రు76కోట్ల అనుబంధ పద్దుల ఆమోదం

[ఆంధ్రపత్రిక ప్రతినిధి] హైదరాబాదు, మార్చి 25:1976—77 లో రు. 76,53,21,100 ...

నిరుద్యోగ భృతి ఏర్పాటుకు అనధికార తీర్మానం: శాసనసభ తిరస్కృతి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

మిగతా 5 వ పేజీలో

'దోషులను శిక్షించవలసిందే: మన్నించి, విస్మరించే ప్రశ్న లేదు' — ఫెర్నాండెజ్

న్యూఢిల్లీ, మార్చి 25 : ...

భారత ఆహార సంస్థ

రీజనల్ ఆఫీసు 10 2-2, ఏ.సి గార్డ్సు, హైదరాబాదు-500005
టెండరు నెం. E 25(3)/77 ...
హేండ్లింగ్ & ట్రాన్స్ పోర్టు కంట్రాక్టరు నియామకం

... 23—4—77 ... 15—65 ... 11—4—1977 ... 2—00 ... 3—00 ... 1200 ... 6000 ... 50 ... 80 ...

... 7—4—77 ... 11 ... 4 ...
1—4—77 ... 2 ... 7—4—77 ...

అంతరంగ పోలీసు

... 29.3.77 ... 10 ... 25/76 ...

11/353 ...

ప్రేమ్ ఇంజనీరింగ్ కార్పోరేషన్

... 4.4.1977 ... 9—00 ... 5—00 ...
...—43, ... —500001 ...
తేది 12.3.1977.

అనంతపురం మునిసిపాలిటి-టెండరు నోటీసు

... 31—3—1977 ... 4—00 ... 4—30 ... 15—25 ... 30—3—1977 ... 31—3—77 ... 3—00 ...

వరుస నెంబరు	పని వివరము	ధరావత్తు	పని పూర్తి
1.	160 జి. సి. యం. ఉరిస్తి 45 ... 4 హెచ్. పి. ... 8 ...	రు. 600	10 రోజులు
2.	320 జి. సి. యం. ఉరిస్తి 50 ... 8 హెచ్. పి. ...	రు. 480	10 రోజులు

కమీషనరు—... మరియు స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్ స్టిట్యూషన్స్ సొసైటీ

(రిజిస్టర్డు)

ప్లాట్ నెం. 74, ... హైదరాబాద్-500873.

టెండరు నోటీసు నెం. 2/77—78 తే 21.3.1977

1. ... 15—4—1977 ... 4 ...
2. ... 7—4—1977 ... 12—4—1977 నుండి 14.4.77 ...
3. ...
4. ...

వరుస	పని పేరు	కాంట్రా క్టర్	ధర	పని పూర్తి	టెండరు
	2 వ పిలుపు				
1.	...	క్లాస్	1500	3	నెలలు 15
2.	...	క్లాస్	1250	3	నెలలు 15
3.	...		250	1½ నె	10
4.	...	క్లా	375	3	నెలలు 15
	2 వ పిలుపు				
5.	...	క్లా	207	1½ నె	10
6.	...	క్లా	202	1½ నె	10
7.	...	క్లా	280	2	నెలలు 15
8.	...	క్లా	500	3	నెలలు 15
9.	...	క్లా	125	1 నె	10
10.	...	క్లా	100	1 నె	5
11.	...	క్లా	100	1 నె	5
12.	...	క్లా	100	1 నె	5
13.	...	క్లా	165	1 నె	5

(సం) సెక్రటరీ

ఆరు నెలల్లో అధికారంలోకి ఇందిర పునరాగమనం?

న్యూఢిల్లీ, మార్చి 25: శ్రీమతి ఇందిరాగాంధీ తిరిగి అధికారంలోకి రావడానికి ఆరు నెలలకన్నా పట్టదని ఇక్కడ కాంగ్రెసు వర్గాలో అనుకుంటున్నారు.

ఎన్నికలలో దెబ్బతిన్న కాంగ్రెసు పార్టీని తిరిగి ఆమె పునర్వ్యవస్థీకరించ గలరని, ఆ తరువాత ఆమె కొత్త ప్రభుత్వాన్ని నెలకొల్ప గలరని ఆమె అనుయాయులు గట్టిగా నమ్ముతున్నారు.

శ్రీమతి గాంధీతో సన్నిహితంగా గడచిన 10 సంవత్సరాలుగా పనిచేసిన ఆమె సహచరులొకరు కూడా ఈ మాటే అన్నట్లు ఫైనాన్షియల్ టైమ్స్ (లండన్) పత్రిక ఢిల్లీ విలేఖరి వ్రాశారు.

జనతాపార్టీ సైద్ధాంతికంగా ఒక పార్టీ కాదు గనుక అందులో చీలికలు రావడానికి ఎక్కువ కాలం పట్టదని కాంగ్రెసు వర్గాలు అనుకుంటున్నాయి. 'జనతా పార్టీ ప్రభుత్వం 6 నెలలకన్నా నిలువబోదని కూడా కొందరు నమ్ముతున్నారు. [illegible]

కాంగ్రెస్ వ్యవస్థ [illegible] పోవడమే లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయానికి కారణమని పలువురు కాంగ్రెస్ ప్రముఖులు అంటున్నారు, అందువల్ల శ్రీమతి గాంధీ ముందు పార్టీని పటిష్ఠం చేయడం కోసం, ప్రజల దృష్టిలో పార్టీ ప్రతిష్ఠను [illegible] చేయటంలోనూ దృష్టిని కేంద్రీకరిస్తారని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ కార్యక్రమాలు విధానాలకు దక్షిణాది మద్దతు లభించి, ఉత్తరాదిన పరాజయం ఎదురైనందువల్ల ఆ పార్టీ సమైక్యంగా ఉండకపోవడమే కారణమనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

'నా వయసు 19': మొరార్జీ చలోక్తి

న్యూఢిల్లీ, మార్చి 25: ఇంగ్లీషు క్యాలెండరు ప్రకారం ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ వయస్సు 19 సంవత్సరాలే.

శ్రీ మొరార్జీ 1896 ఫిబ్రవరి 29వ తేదీన జన్మించారు. అది లీప్ సంవత్సరం. [illegible]

ఆయన వయస్సు ఎన్నిఏళ్లో [illegible] అని ఒక విలేఖరి ప్రశ్నించారు.

'నాకు తెలిసి నా వయస్సు మెరుగా వుంది ఇంగ్లీషు క్యాలెండరు ప్రకారం నా వయస్సు 19 సంవత్సరాలే, అని ప్రధాని సమాధానం చెప్పారు.



కృతజ్ఞతలు

వాడ్రేవు పాపయ్యగారు

రాజోలు

56 సంవత్సరాలు న్యాయవాదిగా ప్రసిద్ధిచెంది మార్చి 12వ పరమపదించిన సందర్భములో మాకు సానుభూతి తెలియజేసిన బంధు మిత్రుల కెల్లరకూ మా కృతజ్ఞతాభివందనములు

ఇట్లు

శేషమ్మ (భార్య)

వాడ్రేవు సుబ్రహ్మణ్యం అడ్వొకేట్, బాలసుబ్రహ్మణ్యం ఇంజనీరు (కుమారులు), ..., డాక్టర్ చిట్టిశేషు, శేషు (కుమార్తెలు) పాపయ్యపంతులు, అడ్వొకేటు (మనుమడు)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ

టెండరు నోటీసు

ఈదిగువ చెప్పిన పంచదార ఫ్యాక్టరీలనుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆల్కహాల్ ఫ్యాక్టరీ, [illegible] వరకు పిప్పిని రవాణాచేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1.	[illegible] షుగర్ మిల్స్ లిమిటెడ్. పిఠాపురం, తూ. గో. జిల్లా.	—	2,894 టన్నులు
2.	[illegible] షుగర్స్ లిమిటెడ్, లక్ష్మీపురం, [illegible] జిల్లా.	—	3,484 టన్నులు
			6,378

ఆసక్తిగల టెండరుదారులు పైన [illegible] రూ. 2/— చెల్లించి టెండరుయొక్క నిబంధనలు మరియు షరతుల కాపీలను పొందవచ్చును.

[illegible] 10% [illegible]

టెండర్లు, ధరావత్తు సొమ్ముతో పాటు ఈ క్రింది సంతకము దారునకి 2, ఏప్రిల్ 1977 ఉదయం 11.30 గంటలకు చేరవలెను.

సీనియర్ [illegible],

ఎ. పి. గవర్నమెంటు పవర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ,

[illegible] హైదరాబాదు-500004.

(Pravin India)

పార్లమెంటు సభ్యులకు వసతి సమస్య: అధికారి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 25: [illegible]

[illegible] కొత్త లోక్‌సభకు ఎన్నికైన వారిలో 180 మందికి [illegible] ఏర్పాటు చేశారు. మరో 250 మంది త్వరలో రాజధానికి చేరుతారని వారికి కూడా తగిన ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని ఒక అధికారి తెలిపారు. [illegible] తాత్కాలిక ఏర్పాట్లు చూడవలసి ఉంటుందని సంఘం ఏర్పాటయిన అనంతరం శాశ్వత ప్రాతిపదికపై ఏర్పాటు జరుగుతాయని ఆయన వివరించారు.

వార్తా ప్రసార సాధనాలపై ప్రభుత్వ ఆధిపత్యం ఉండదు

— ప్రధాని మొరార్జీ హామీ

న్యూఢిల్లీ, మార్చి 25: [illegible] ప్రభుత్వ ఆధిపత్యం ఉండదని, [illegible] అన్నారు. పత్రికా స్వేచ్ఛ అనేది ఉండాలంటే ప్రతి వ్యక్తికి [illegible] అధికారం ఉండాలి'' అని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

[illegible] అలా అయితే దానిని ఉపసంహరించుకోవలసి వుంటుంది అన్నారు.

కాంగ్రెసు వోడిపోయిన రాష్ట్రాలలో శాసన సభలకు తిరిగి ఎన్నికలు జరగాలని [illegible] శ్రీ దేశాయి— ఆ పని లోగడ ప్రభుత్వం చేసిన పద్ధతిలో గాకుండా జరగవలసి ఉంటుంది అన్నారు.

[illegible] కేంద్రము, రాష్ట్రముల మధ్య [illegible] సంబంధాలుండాలని తాను అభిప్రాయపడుతున్నారు మొరార్జీ.

భాషా విధానానికి సంబంధించి [illegible] దేశంలో కొదువ లేదని శ్రీ దేశాయి అన్నారు.

[illegible] సంబంధించిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ దేశాయి వివరించారు.

ఒకప్పుడు పరిపాలనా సంస్కరణల సంఘానికి నాయకత్వం వహించిన శ్రీ దేశాయి పరిపాలనా యంత్రాంగంలో [illegible] పని చేసేవారు ప్రజా సేవా భావంతో పని చేయాలని, అది ఏ ఒక వ్యక్తికి అనుబంధంగా ఉండక ప్రభుత్వానికి, దేశ క్షేమానికి బంధితమై ఉండాలని తన కోరికయని శ్రీ దేశాయి అన్నారు.

బోనసు విషయంలో కార్మికులు అందోళన చెంది ఉన్నారని తనకు తెలుసునని అయితే తన వద్ద ఇప్పుడు వారికి జవాబు లేదని అన్నారు. [illegible] తాను ఇప్పుడు అనుమతించడం గాని వ్యతిరేకించడం గాని లేదని ఆయన చెప్పారు.

ఎమర్జెన్సీ లేకుండా క్రమశిక్షణ

ఎమర్జెన్సీ లేకుండా క్రమశిక్షణ నెలకొల్పగలరా అని ప్రశ్నించగా శ్రీ దేశాయి:— క్రమశిక్షణ అనేది స్వచ్ఛందం. ఆ విషయంపై విద్యా రంగంలోను, పరిపాలనా రంగంలోను మన ప్రవర్తన [illegible] ప్రజల క్రమశిక్షణ మాత్రమే. బలవంతంగా రావలసింది కాదు క్రమశిక్షణ. కొంతకాలం అది సాగితే సాగవచ్చు. ఎల్లకాలం అది సాగదు అన్నారు.

తాము 15 రోజుల కొకసారి పత్రికా ప్రతినిధులను కలుస్తామని, విలేఖర్లు ఏ ప్రశ్నలైనా వేసే అధికారం ఉందని, [illegible] అభిప్రాయాన్ని చెప్పే అధికారం ఉందని ఆయన అన్నారు.

మీరు సి. పి. ఐ. సమర్థన ఇస్తే లక్ష్యం [illegible] అని ప్రశ్నించగా [illegible] అన్నారు దేశాయి. [illegible] శ్రీ దేశాయి చెప్పారు.

తమకు ఇందిరాగాంధినుండి శుభాకాంక్షలు వచ్చాయని, దానికి తాను కృతజ్ఞతా పూర్వక సమాధానం పంపనున్నానని, మాజీ ప్రధాని [illegible] శ్రీ దేశాయి అన్నారు.

మీరు సఫ్దర్‌జంగులోని ఒకటవ నంబరు నివాసానికి మారుతారా? అని ప్రశ్నించగా శ్రీ దేశాయి— ఎలా మారుతాను? అక్కడ ఆమె ఉన్నది. ఆమె ఉండదలచినంత కాలం అక్కడ ఉండవచ్చు. నేనక్కడకెందుకు మారాలి. ? దాని చుట్టూ ఏదైనా వెలుగు వలయం ఉందా? అన్నారు శ్రీ దేశాయి.

ప్రధానమంత్రి కావాలనే తన కేమీ ఆకాంక్ష లేదని జనతా పార్టీ విజయమందిన క్షణంలో నా జీవితంలో పరమానందకర క్షణమని ఎందువల్లనంటే అది ప్రజాస్వామిక ప్రపంచములో భారతదేశం తన స్థానాన్ని తిరిగి పొందిన క్షణం కనుక అన్నారు శ్రీ దేశాయి.

పార్టీ ఫిరాయింపులు: సి. ఎఫ్. డి. ఖండన

విజయవాడ, మార్చి, 25: ఇతరపార్టీల శాసనసభ్యులను తమ పార్టీలోకి చేర్చుకోవాలని [illegible] ప్రజాస్వామ్య కాంగ్రెసు [illegible] చెప్పారు.

[illegible]

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించరాదని ప్రజాస్వామ్య కాంగ్రెసు అభిప్రాయపడుతుందని అన్నారు.

[illegible] కాంగ్రెసు ఓడిపోయినందున, రాష్ట్ర మంత్రివర్గం రాజీనామా చేయాలని ఆయన కోరారు.

ధరల తగ్గింపునకు కొత్త ప్రభుత్వం తక్షణ చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 25: కొత్తగా ఏర్పడే జనతాపార్టీ ప్రభుత్వం ధరలను తగ్గించడానికి నిత్యావసరవస్తువులు సరసమైన ధరలకు సరఫరా చేయడానికి వెంటనే [illegible] ప్రారంభిస్తుంది.

జనతాపార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ధరల పరిస్థితిపై ఆందోళన వెల్లడించింది. ఆర్థిక మాంద్యం గురించి కూడా ఆందోళన తెలిపింది. ఆర్థిక రాజకీయ అధికారం వికేంద్రీకృతం కావాలని అన్ని ప్రాథమిక స్వత్వాలకు హామీ వుండే విధంగా ప్రణాళికా విధానాన్ని మార్పు చేయాలని వ్యక్తి స్వేచ్ఛను, పత్రికా స్వాతంత్ర్యాన్ని అరికట్టే శాసనాలను, రాజ్యాంగ సవరణలను రద్దు చేయాలని జనతా పార్టీ ఎన్నికల ప్రణాళికలో కోరబడింది.

కొత్త ప్రభుత్వం తలపెట్టిన శాసనాల ఇతర సంస్కరణలు తాత్కాలిక రాష్ట్రపతి ఈ వారాంతంలోగాని లేదా 28 వ తేదీన గాని పార్లమెంటులో చేసే ప్రసంగంలో [illegible]

జనతాపార్టీ ఎన్నికల ప్రణాళిక ముఖ్యంగా రెండు వాగ్దానాలు చేసింది.

నిరుద్యోగ [illegible] నిర్మూలించి రు. 10 వేలకు [illegible] ఆదాయంపై పన్ను మినహాయించడం. ఈ రెండవ చర్యను రాష్ట్రప్రభుత్వాలు తీసుకోవలసి వుంటుంది.

ఆదాయాలు, వేతనాలు, ధరల విషయాలలో జాతీయ విధానాలను రూపొందించవలసి వున్నది. సరసమైన వేతనం, బోనసు అనేది వాయిదా వేసిన వేతనమని, ఆదాయాల మధ్య వ్యత్యాసాలను తగ్గించే ప్రాతిపదికపై ఈ జాతీయ విధానాలు రూపొందిస్తామని జనతా పార్టీ వాగ్దానం చేసింది.

పొదుపును ప్రోత్సహించే పన్నుల విధానాన్ని, వ్యాపార సరకుల పన్నుల భారాన్ని తగ్గించే విధానాన్ని జనతాపార్టీ సమర్థిస్తున్నది ఈ వేసవిలో కొత్త పార్లమెంటు [illegible] ర్పించే బడ్జెట్‌లో ప్రభుత్వ ఆర్థిక లక్ష్యాలు [illegible]

చట్టబద్ధమైన ప్రభుత్వాలను రద్దు చేయబోము: ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25: తమిళనాడు శాసనసభకు త్వరలోనే ఎన్నికలు జరుపుతామని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు.

విలేఖరులు అడిగిన మరొక ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ, ఇటీవల లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోయిన రాష్ట్రాలలో శాసనసభలకు ఎన్నికలు జరుపబోమని, చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను లేదా శాసనసభలను రద్దు చేసే ప్రశ్న లేదని చెప్పారు.

కాంగ్రెసు నాయకత్వాన గల రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టటంపట్ల తనకు ఆసక్తి లేదని అయితే వాటంతటవే పడిపోతే తాను చేయగలిగి నదేమీ లేదని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

ప్రతిపక్షాలతో తమ ప్రభుత్వం సుహృద్భావ సంబంధాలు నెలకొల్పుకోగలదని ఆయన అన్నారు.

ప్రతిపక్ష నాయకునితో మీరు సంప్రదింపులు జరుపుతూ వుంటారాలని అడుగగా 'తప్పకుండాను' అని ఆయన సమాధానం చెప్పారు.

ప్రతిపక్ష నాయకుని ఒక మంత్రిహోదాతో గుర్తించగలనని తాను ఇదివరకే శ్రీ చవాన్‌తో చెప్పానని శ్రీ దేశాయ్ చెప్పారు.

నిన్న మధ్యాహ్నం ప్రమాణ స్వీకారోత్సవం జరిగిన సమయంలో శ్రీ దేశాయ్, శ్రీ చవాన్‌ను కలుసుకున్నారు.

ఏదో ఒక సిద్ధాంతానికి కట్టుబడి వుండే అధికార యంత్రాంగం వుండరాదని తాను గట్టిగా అభిప్రాయ పడుతున్నానన్నారు.

'ప్రభుత్వంలో 'కమిటెడ్' వ్యక్తులు వుండరాదు. వారు స్వతంత్రులుగా వుండాలి. తమ విధులు స్వేచ్ఛగా నిర్వహించాలి', అని కూడా ఆయన వివరించారు.

పరిపాలనకు సంబంధించినంత వరకు, అది దేశానికి మంచి ప్రయోజనాలకు కట్టుబడి వుండవలన్నారు. ఇది వ్యక్తులకు గాక రాజ్యాంగానికి కట్టుబడి వుండాలి.

జనతాపార్టీకి తగిన మెజారిటీ లేదు కదా అని ఒక విలేఖరి ప్రశ్నించగా, దేశాయ్ [illegible]

[illegible] అనుకూలంగా [illegible] అని ప్రధాని హామీ యిచ్చారు.

పత్రికల సమాచారాన్ని గురించి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ స్వేచ్ఛను అనుభవించగోరే ప్రతివ్యక్తి వార్తాపత్రికకు ప్రారంభించే హక్కు కలిగివున్నాడని అన్నారు.

రేడియో, టెలివిజన్ గురించి అడుగగా, రేడియో ప్రభుత్వ ప్రచారానికి మితిమీరిన ప్రాధాన్యం ఇవ్వరాదని దేశాయ్ అన్నారు.

సి. పి. ఐ. మద్దతు వద్దు

సి. పి. ఐ. మద్దతు ఇస్తానంటే మీరు అంగీకరిస్తారా అని విలేఖరి ప్రశ్నించగా, [illegible] మద్దతు నాకు అక్కరలేదు' అని ప్రధాని సమాధానం చెప్పారు.

మొరార్జీ జీవిత ఆశయం

న్యూఢిల్లీ, మార్చి 25: సత్యాన్ని, భగవంతుణ్ణి దర్శించడమే నా జీవిత ఆశయం అని ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

భారత ప్రధానమంత్రి పదవిచేపట్టడంతో మీ జీవిత ఆశయం నెరవేరినట్లేనా అని ఒక పత్రికా విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ శ్రీ మొరార్జీ ఇలా అన్నారు: నా జీవిత ఆశయం అది కానే కాదు. సత్యాన్ని భగవంతుణ్ణి దర్శించడమే నా జీవిత ఆశయం

మద్యనిషేధం

న్యూఢిల్లీ, మార్చి 25: ఈ దేశంలో మద్య నిషేధం అమలు జరిపి తీరాలనే వారిలో ప్రముఖుడనదగిన శ్రీ మొరార్జీదేశాయ్‌ని నిన్న పత్రికా విలేఖరుల సమావేశంలో మద్య నిషేధం విషయంలో మీ ప్రభుత్వ విధానం ఏమిటో చెబుతారా అని ఒక విలేఖరి ప్రశ్నించారు. అదేమిటో రాజ్యాంగంలో ఉన్నది, దానిని అమలు జరుపుతాను. రాజ్యాంగంలో ఆ విధానాన్ని రూపొందించింది [illegible] నేను రాజ్యాంగ పరిషత్తు సభ్యుడను కూడా కాను అని మొరార్జీ అన్నారు. రాజ్యాంగాన్ని అవసరాలు పట్టడానికి వీలు లేనంతగా మార్పు చేశారు కదా అని ఒక విలేఖరి అడుగగా మద్య నిషేధానికి సంబంధించి నిబంధనలు మార్పు లేదు అని శ్రీ దేశాయ్ సమాధానం చెప్పారు



భారత్ ఎన్నికల ఫలితాలపై జపాన్ అధికార మౌనముద్ర

టోకియో, మార్చి 25: భారతదేశంలో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలపై జపాన్ అధికార వ్యాఖ్యానం ఏమీ లేదు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పరాజయాన్ని, కాంగ్రెసు పార్టీ పరాజయాన్ని, భారత్‌లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ విషయం వార్తాపత్రికల సంపాదకీయాలలో ప్రస్తావించారు.

బహుళ ప్రచారం గల అసాహీ షింబున్ భారత జాతీయ కాంగ్రెసు సంఘం శతాబ్దంగా చేసిన సేవను ప్రశంసించింది.

అత్యవసర పరిస్థితి ప్రకటించి శ్రీమతి ఇందిరాగాంధి పరిపాలించడం వల్ల కాంగ్రెసు పరాజయం పొందినట్లుగా పేర్కొన్నది. భారతదేశంలో రాజకీయ మార్పులు ఉపఖండంలో పరిస్థితి పై ప్రభావం కలిగి ఉంటాయి [illegible] పేర్కొన్నాయి.

[illegible]

ఇతర వార్తాపత్రికలు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఓటమిని [illegible] ప్రకటించారు. భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ప్రశంసించారు.

ఎన్నికల ఫలితాలు ప్రజాస్వామ్యానికంగా ఉన్నాయన్నారు. [illegible] మారవచ్చునన్నారు.

గుజరాత్ మంత్రివర్గంపై విశ్వాస రాహిత్య తీర్మానం: సోమవారం చర్చ

గాంధీనగర్, మార్చి 25: శ్రీ మాధవ్ సింగ్ సోలంకి మంత్రివర్గం పై జనతా పార్టీ నాయకుడు శ్రీ బాబూభాయ్‌జె.పటేల్ ప్రతిపాదించిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని సోమవారం చర్చకు తీసుకుంటారు. సభాపతి శ్రీ కుందన్‌లాల్‌ధోలకియా నిన్న [illegible]

గవర్నరు పర్యటన

హైదరాబాదు, మార్చి 25: రాష్ట్ర గవర్నరు శ్రీ బి. జె. దివాన్ యీనాళ విజయవాడ వెళ్తారు. ఈ సాయంత్రం అక్కడ రాజస్థాన్ [illegible] ఏర్పాటుచేసే ఉత్సవంలో పాల్గొంటారు. 26 న రాజధానికి తిరిగివస్తారు.

బ్రిటిష్ ప్రధానిపై తెచ్చిన అవిశ్వాస తీర్మానం ఓటమి

లండన్, మార్చి 25: బ్రిటిష్ ప్రధాని శ్రీ జేమ్సుకాలహన్ పై తీసుకొని రాబడిన అవిశ్వాస తీర్మానం 322—298 ఓట్ల తేడాతో వీగి పోయింది. శ్రీ కాలహన్ లిబరల్ పార్టీ నాయకుల మధ్య జరిగినచర్చల అనంతరం ఆ పార్టీ సభ్యులు 24 మంది ప్రధాన మంత్రికి అనుకూలంగా వోటు చేశారు.

లేబర్ ప్రభుత్వం [illegible] అధిక సంఖ్యలో మద్దతు లభించింది. [illegible] కాలహన్ ప్రభుత్వం రాజీనామా చేసి [illegible] సార్వత్రిక ఎన్నికలకు దిగవలసిన ఇబ్బంది తప్పి పోయింది.

తీర్మానం వోడి పోయినట్లు ప్రకటించగానే కామన్స్ సభలోని లేబరు పక్ష సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

లిబరల్ పార్టీ సభ్యులను తమ స్థానాలలో కూర్చోనివ్వకుండా [illegible]

అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించిన ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి థాచర్ శ్రీ కాలహన్‌ను [illegible] నాయకునిగా అభివర్ణించారు.

ప్రభుత్వ విధానాల పై [illegible] లిబరల్ పార్టీ సభ్యులతో ఒక [illegible] సంప్రదింపుల సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు అంగీకరించిన అనంతరం ఆ పార్టీ సభ్యులు ప్రభుత్వ పక్షాన సహకరించేందుకు అంగీకరించారు. ఇటువంటి ఏర్పాటు బ్రిటిష్ రాజకీయాలలో ఇంతకుముందు [illegible] జరుగలేదు.

విశేషరీతిగా డిటెన్యూల విడుదలకు మోటూరి విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 25: అంతరంగిక భద్రతా రక్షణ చట్టం క్రింద నిర్బంధించబడిన [illegible] వెంటనే విడుదల చేయ్యాలని ఆంధ్రప్రదేశ్ మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ కమిటీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు ఒక ప్రకటనలో కోరారు. [illegible] శ్రీ మోటూరి హెచ్చరించారు.

ఉపాధికల్పనకు వీలుగా ఆర్థిక విధానం: మొరార్జీ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 25: ధరలుతగి ఉండే కొత్త ప్రభుత్వం కృషిచేయగలదని, పేదరికాన్ని తొలగించి, ఉపాధిఅవకాశాలు కలిగించే విధంగా ఆర్థికవిధానాలు రూపొందించగలదని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ చెప్పారు.

ప్రధానిపదవికిప్రమాణం స్వీకరించినతర్వాత జరిపినమొదటి పత్రికాగోష్ఠిలో యనమాట్లాడుతూ జనతాపార్టీఎన్నికల ప్రణాళికకు అనుగుణ్యంగా ఆయాదిశ ప్రణాళిక [illegible] దని తెలిపారు.

[illegible] ఉత్పత్తి కాగల సరకులను చిన్నతరహా, కుటీరపరిశ్రమల ద్వారా ఉత్పత్తి చేయాల శ్రీ దేశాయ్ అన్నారు.

ప్రభుత్వ ఖర్చులో దుబారా వుండవచ్చు. ప్రతిచోట ఉద్యోగావకాశాలు వుండేటట్లు చూస్తామని, ఈ పని ఒక్కరోజులో సాధ్య పడదని, కొన్నిసంవత్సరాలుపడుతుందని ప్రధాని పేర్కొన్నారు.

పాశ్చాత్య ప్రైవేట్ పెట్టుబడులను మీరు మరింతగా అనుమతిస్తారా అని ఒక విదేశీ విలేఖరి ప్రశ్నించగా, దీనికి [illegible] దేశాయ్ చెప్పారు.

ఆర్థిక రంగంలో మీ ప్రధాన లక్ష్యం [illegible] పేదరికాన్ని తొలగించడమేనన్నారు. [illegible]

మంత్రులు నిరాడంబరంగా జీవించవలసివున్నారు. అధికారులు సేవాభావంతో పని చేయవలసివున్నారు.

బోనస్ సమస్య

[illegible]

బెంగాల్ శాసనసభలో ఏడుగురు ప్రజాతంత్ర కాంగ్రెస్‌లో ప్రవేశం

కలకత్తా, మార్చి 25: పశ్చిమ బెంగాల్ శాసనసభలోని ఏడుగురు కాంగ్రెసు సభ్యులు తాము ప్రజాతంత్ర కాంగ్రెస్‌లో చేరామని తెలియజేయగా స్పీకర్ వారికి ప్రతిపక్షంలో స్థానాలను కేటాయించారు.

